ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -18 పేజీలు - 08 వెల - 06/-
బుధవారం 30 ఏప్రిల్ 2025

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

## సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ

**భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన**



న్యూఢిల్లీ, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు.

మిగతాది 2లో...



## దేశమంతా ఏకమవ్వాలి

- మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా ?
- కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం
- ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు
- మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం
- మృతులకు జనసేన పక్షాన సంతాపం
- కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్

2లో

మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు.మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు.

## ఉగ్రదాడిపై చర్చిద్దాం

### ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ

**పార్లమెంట్ ప్రత్యేక సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని కోరిన రాహుల్ దాడి బాధితులకు నివాళి, భవిష్యత్ చర్యలపై చర్చకు పిలుపు**



న్యూఢిల్లీ, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఉగ్రవాదంపై దేశం ఐక్యత చాటాలని లేఖలో విజ్ఞప్తి జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంయుక్తంగా ఈ లేఖను పంపారు. పహల్గామ్ దాడి పరిణామాలపై చర్చించేందుకు వీలైనంత త్వరగా పార్లమెంట్ ఉభయ సభల మిగతాది 2లో...

## ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ఏడాది పొడిగింపు

- కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం
- 2026 మార్చి 30 వరకు కొనసాగింపునకు ప్రభుత్వం నిర్ణయం
- ఆర్థిక శాఖ అనుమతితో నియామకం అయిన వారికే వర్తింపు

అమరావతి, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మిగతాది 2లో...

## పెగాసస్ నివేదికను బహిర్గతం చేయబోం




పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి

నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య

వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన

2లో

## ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

- బ్యాంకర్లకు సీఎం పిలుపు
- రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయి
- పీపీపీ విధానం విస్తృతంగా అమలు
- పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలి
- మత్స్యకారులకు నేరుగా రుణాలివ్వాలి
- డ్వాక్రా, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు సాయం చేయాలి
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ భేటీలో సీఎం
- 2025-26కు 6.60 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల

2లో



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపదసృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా వచ్చే నాలుగేళ్లలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నాం. ఓవైపు ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. మరోవైపు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. 2029కల్లా పేదరికం నిర్మూలించేలా జీరో పావర్టీ-పీ4 విధానం అమలు చేసి, అసమానతలు తొలగించేందుకు కృషి చేస్తున్నాం.
- సీఎం చంద్రబాబు

## ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలి



**వైసీపీ జిల్లా అధ్యక్షులతో వైఎస్ జగన్ సమావేశం**

**క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ**

**ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు**

అమరావతి, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)**వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. మిగతాది 2లో...

## ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీలు

### మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- మే 10న మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హెూటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన

2లో



## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ



5లో

# దేశమంతా ఏకమవ్వాలి

మంగళగిరి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)

కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సింఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం

పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ-సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు-వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు



భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

(మొదటి పేజి తరువాయి)

తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు-కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు-వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు-రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

### బ్యాంకర్లకు సీఎం పిలుపు

అమరావతి, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బ్యాంకులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పని చేస్తూనే.. 2029కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని, వీటన్నింటికీ బ్యాంకులు సహకారం అందించాలన్నారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 6,60,000 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను సీఎం ఆవిష్కరించారు. అలాగే 2024-25లో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన సీఎం.. వంద శాతం లక్ష్యాలను అధిగమించి, దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు వారిని అభినందించారు. అలాగే 2025-26 లక్ష్యాలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. ఏరంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు. %ఆర్థికాభివృద్ధిలో విశాఖ అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగానూ అభివృద్ధి చెందుతోందని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అమరావతిని వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయంతో మత్స్యకారులు నష్టపోతున్నందున వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని కోరారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని చెప్పారు. దీనికి బ్యాంకర్ల మద్దతు చాలా అవసరం అన్నారు. డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు. 2025-26లో నిర్దేశించుకున్న రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడల్లా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని తెలిపారు. ఏపీవ్యవసాయరంగ ఆధారితరాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయ రంగానికి అండగా నిలిచామని చంద్రబాబు చెప్పారు.ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు ఆశయం మేరకు వార్షిక రుణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని సమావేశంలో బ్యాంకర్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తామని, విద్యా, గృహనిర్మాణాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్ మణిమేఖలై, పలువురు బ్యాంకర్లు, ఆర్బీఐ అధికారులు పాల్గొన్నారు.

# పెగాసస్ నివేదికను బహిర్గతం చేయబోం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)

పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయటపెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.దేశ భద్రతకు సంబంధించిన నివేదికలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. "దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ఏ నివేదికనూ మేం బహిర్గతం చేయబోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన




పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీంకోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పించినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

## ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలి

(మొదటి పేజి తరువాయి)

రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు.జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు.

జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

# ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ఏడాది పొడిగింపు

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీకాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో, వారి సర్వీసులను 2026 మార్చి 30వ తేదీ వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు.

అయితే, ఈ సేవల పొడిగింపునకు ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. గతంలో ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే ఈ పొడిగింపు ప్రయోజనం వర్తిస్తుందని ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిబంధన పరిధిలోకి రాని వారికి ఈ పొడిగింపు వర్తించదు.అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్తగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవాలంటే, తప్పనిసరిగా ముందుగా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా కొత్త కాంట్రాక్ట్ నియామకాలు చేపట్టరాదని తెలిపింది.

# ఉగ్రదాడిపై చర్చిద్దాం

(మొదటి పేజి తరువాయి)

పత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు తమ లేఖలో ప్రధానిని కోరారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ ఐక్యంగా నిలుస్తుందనే బలమైన సందేశాన్ని ప్రపంచానికి అందించాల్సిన అవసరం ఉందని రాహుల్, ఖర్గే తమ లేఖలో నొక్కి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి సభ నివాళులర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై పార్లమెంట్ వేదికగా సమగ్రంగా చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు.మరోవైపు, పహల్గామ్ దాడి జరిగిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అనంతరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడంతో పాటు, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ కీలక సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే అప్పట్లోనే తప్పుబట్టారు.ప్రధాని స్వయంగా హాజరై పరిస్థితిని వివరిస్తే బాగుండేదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ సమావేశాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీతో కలిసి ప్రధానికి లేఖ రాశారు. వీరితో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఇదే తరహా డిమాండ్లు చేశారు. టీఎంసీ నేత సుదీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ ఈ దాడి ఘటన భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోందని, దీనిపై ప్రధాని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ సైతం ప్రధానికి లేఖ రాస్తూ, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉందని చాటేందుకు పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

## గ్రూప్ 1లో అక్రమాలు .. పీఎస్ఆర్‌పై మరో కేసు నమోదు

అమరావతి, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)



వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుపై మరో కేసు నమోదైంది. ఇదివరకే ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసులో అరెస్టై ఆయన విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.అయితే ఆ సమయంలో గ్రూప్ 1 (2018) ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన వ్యవహారంలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం చోటుచేసుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారాన్ని రహస్యంగా ఉంచిన అధికారులు కేసు విచారణ బాధ్యతలను ఓ సీనియర్ అధికారికి అప్పగించినట్లు తెలుస్తోంది.ఏపీపీఎస్సీ నుంచి అందిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ జరపాలని డీజీపీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పీఎస్ఆర్‌పై విజయవాడ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో తాజాగా మోసం, నిధుల దుర్వినియోగం, నేరపూరిత కుట్ర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలు దీనిపై దర్యాప్తు ప్రారంభించాయని, ప్రాథమిక విచారణ పూర్తయిన తర్వాత ఈ కేసును ఏసీబీకి బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీలు

ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని

# తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన బాట పట్టిన సీహెచ్ఓస్స్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు కర్నూలు లో సమ్మె బాట పట్టారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారు ఆందోళన చేశారు.

ఆయూష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఎన్.హెచ్.యం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతనం సవరణ చేయాలన్నారు. ఈపీఎఫ్ఓ పునరుద్ధరించి... క్లినికల్ అద్దె బకాయిలు చెల్లించాలన్నారు. కమ్యూనిటీ ఆఫీసర్స్ కు హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో చందన,నాగరాజు,కార్తిక్,మీన,నమ్రత తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన డీసీయంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్):** కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి పదవులు వస్తాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. అధిష్టానం సోమవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో జిల్లా సహకార మార్కటింగ్ సొసైటీ చైర్మన్ (డీసీయంఎస్) గా నాగేశ్వరరావు యాదవ్ కు పదవి వచ్చింది. దీంతో పలువురు తెదేపా నాయకులు నాగేశ్వరరావు యాదవ్ ను సన్మానించారు. బీసీలకు తెలుగు దేశం పార్టీలోనే న్యాయం జరుగుతుందని నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. తనకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఆనుమానపు స్థితిలో వ్యక్తి మృతి





**మంత్రాలయం ఏప్రిల్ 29(రిపబ్లిక్ న్యూస్):-** కర్నూలు జిల్లా కోసిగి మండలంలో అనుమానపు స్థితిలో వ్యక్తి మృతి. వివరలోకి వెళ్ళితే మండల పరధిలోని ఆగుసునూరు గ్రామం బోయ సన్నమూతి నాగరాజు(38) తండ్రి కొండయ్య అగసనూరు గ్రామంలో అతను చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ ఉండేవాడు. అతనకు కొద్దీ రోజుల నుంచి మతి స్థిమితము సరిగా లేక విపరీతమైన తాగుడుకు అలవాటు పడి గ్రామాల్లో తిరుగుతూ ఉండేవాడు. నాగరాజు కు వడ దెబ్బ తగిలి మృతి చెందడా లేక మరే ఇతర కారణము వల్ల గాని చనిపోయాడా. నాగరాజు కామన్ దొడ్డి గ్రామ పొలిమేరలో పింజరి బషీర్ వరిపొలంలో చనిపోయి పడిపోయి ఉండినాడనీ పోలీసులకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతునికి మొదట D.బెలగల్ గ్రామానికి చెందిన సరోజమ్మతో వివాహమైనది. ఒక కుమారుడు మహేష్,ఇందు అనే ఇద్దరు కూతుర్లు సంతానం, ఆమెకు విడాకులు ఇచ్చి కందుకూరు గ్రామానికి చెందిన దుర్గమ్మ తో రెండో వివాహం జరిగింది. తర్వాత తయేష్ అనే కుమారుడు ఉన్నాడు. నాగరాజు మృతుని తల్లి ఈరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

# అధిక కరెంట్ బిల్లుతో బాధపడుతున్నారా

## అయితే ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ కరెంటు ఉచితంగా పొందండి

**:-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు).**




**పాములపాడు ఏప్రిల్ 29 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అధిక కరెంటు బిల్లుతో బాధపడుతున్నవారు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా 78,000 సబ్సిడీతో ఉచితముగా సోలార్ కరెంటును పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా 78 వేల సబ్సిడీతో మరియు బ్యాంకులోన్ సదుపాయంతో మీ గృహ అవసరాలకు సోలార్ విద్యుత్తును ప్రభుత్వం అందిస్తుందన్నారు. 25 సంవత్సరాలు కరెంట్ బిల్లు లేకుండా హాయిగా జీవించవచ్చు అన్నారు.ఈ పథకం గురించి విద్యుత్ శాఖ డిఈ, ఏఈ, గ్రామపంచాయతీ లైన్ మాన్, సచివాలయ లైన్మెన్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవడానికి, అప్లికేషన్, ఇంకా ఏమేమి ఐడి ప్రూఫ్ లు కావాలో తెలుసుకొని, మీసేవా కేంద్రాలలో గాని, గ్రామ సచివాలయంలో గానీ, తదితర నెట్ సెంటర్లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి అన్నారు.మరిన్ని వివరాలకు-9440879820,9492764641,9492764642,9492764643 ఈ నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.

# ఉరుసులో వ్యక్తిగత దూషణలతో మాటామాటా పెరిగి ఇరువర్గాల మధ్య గొడవకు జరిగి ఒక హత్యకు దారితీసింది.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)** గంజహళ్లి ఉరుసులో వ్యక్తిగత దూషణలతో గత కొంత కాలంగా ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం సాగింది. నివురుగప్పిన నిప్పులా ఉన్న ఘటన ఒక్కసారిగా ఓ వ్యక్తి హత్యకు కారణమైంది. ఎస్సై ఎర్రిస్వామి తెలిపిన సమాచారం మేరకు కోడుమూరు. మండలం పులకుర్తికి చెందిన నడిపి రంగడు (36), అదే గ్రామానికి చెందిన మునిస్వామి ఇటీవల గోనెగండ్ల మండలం గంజహళ్లి ఉరుసుకెళ్లారు. ఉరుసులో నడిపి రంగడు వర్గానికి చెందిన ఓ వ్యక్తి మునిస్వామితో కలిసి ఉండటంతో వారి గొడవ మొదలై వ్యక్తిగత దూషణలకు దిగారు. అప్పటి నుంచి వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 25న వారి మధ్య వాగ్వాదం తారస్థాయికి చేరింది. ఆ క్రమంలో 26వ తేదీన పులకుర్తి బస్టాండులో మారణాయుధాలు, కర్రలతో రెండు వర్గాలకు చెందినవారు. దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో నడిపి రంగడు, ఆయన వర్గీయులు సురేష్, రంగన్న, సోమేశ్ లకు మరో వర్గానికి చెందిన బజారికి గాయాలయ్యాయి.



సోమవారం తెల్లవారుజామున నడిపి రంగడు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. దాంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పొలం కౌలుకు తీసుకుని కుటుంబాన్ని పోషిస్తున్న నడిపి రంగడు కుటుంబం ఒక్కసారిగా విషాదంలో మునిగింది. ఆయనకు భార్య మల్లేశ్వరి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు మునిస్వామి, బజారి, శివ మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గొడవకు సంబంధించిన వీడియోలు ఉన్నట్లు సమాచారం ఉందని, వాటిని పరిశీలించి మిగిలిన వారిపై కూడా కేసు నమోదు చేస్తామన్నారు.

ఒకప్పుడు ముఠా కక్షలకు పేరొందిన పులకుర్తి ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హత్యకు సంబంధించిన సమాచారం అందుకున్న డీఎస్పీ బాబుప్రసాద్ సోమవారం కోడుమూరు ఆసుపత్రికి చేరుకుని ఆరా తీశారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అనవసరమైన గొడవలు సృష్టిస్తే కఠినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే అనుసంధానం ఎంతో అవసరం..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

### ..ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

### ..పారిశ్రామిక కారిడార్లలో రైల్వేలైన్ల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై-బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె- కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం



నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇది రాష్ట్రం యొక్క ఆర్థిక వృద్ధికి అత్యంత అవసరమన్నారు.ఎన్ఐసిడిఐటి ఫ్రేమ్‌వర్క్ కింద మూడు పారిశ్రామిక కారిడార్లలో మూడు నోట్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద కొప్పర్తి నోడ్‌లను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. 73వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశంతో పాటు డిపిఐఐటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అవసరమైన పారిశ్రామిక నోడ్‌లకు రైలు కనెక్టివిటీని అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లకు ప్రతిపాదిత రైల్వే సైడింగ్/లైన్ల అభివృద్ధిని చేపట్టడానికి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరగా ఆమోదించేలా చూడాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం వల్ల లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, ఓడరేవులకు వస్తువులను తరలించేందుకు వీలుంటుందన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులకు ధన్యవాదములు తెలియజేసిన డిసిఎంఎస్ చైర్మన్

## వై.నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్ నియమించినందుకు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వై.నాగేశ్వరరావు యాదవ్ ప్రకటన విడుదల చేస్తూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు యొక్క పేరును సూచించిన పొలిట్ బ్యూరో సభ్యులు కె.ఇ.కృష్ణమూర్తి, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, మంత్రివర్యులు టీ.జీ.భరత్, ఎన్.ఎం.డి.ఫరూక్, బీ.సి. జనార్ధన్ రెడ్డి, పార్లమెంట్ శాసనసభ్యులు బస్తీపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, యం.యల్.సి బీ.టి.నాయుడు, మాజి యం.యల్.సి కె.ఇ. ప్రభాకర్, శాసనసభ్యులు భూమా



అఖిల ప్రియ రెడ్డి, బుడ్డా రాజశేఖర రెడ్డి, గిత్త జయసూర్య, గౌరు చరితారెడ్డి, కె.ఇ.శ్యాం బాబు, బొగ్గుల దస్తగిరి, బీ.వి.జయనాగేశ్వర రెడ్డి పార్టీ ఇన్చార్జీలు కె.మీనాక్షినాయుడు, బీ. వీరభద్ర గౌడ్, కెడిసిసిబి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి మరియు పార్టీ ముఖ్యనాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. నారా చంద్రబాబునాయుడు గారు, శ్రీ నారా లోకేష్ నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకండా నా వంతు కృషి చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు.వై.నాగేశ్వరరావు



యాదవ్ గారు మాజి కెడిసిసిబి చైర్మన్ ఎం. మల్లికార్జున రెడ్డి కలిసి కె.ఇ.ప్రభాకర్ కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృత జ్ఞతలు తెలియజేసి వారి ఆశీర్వాదములు తీసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, రెడ్డిపోగు బజారి, మందా అఖిల్, మహేష్ గౌడ్, షేక్షావలి, శ్రీనివాసులు మొదలగు వారు వై.నాగేశ్వరరావు యాదవ్ గారికి శాలువ వేసి అభినందించారు.

# నందికొట్కూర్ ను..నందనవనంగా తీర్చిదిద్దుతా

## కలసికట్టుగా సమస్యలను పరిష్కరించుకుందాం - పురపాలక సమావేశంలో ఎమ్మెల్యే..

### పోలీసుల బందోబస్తు నడుమ పురపాలక సమావేశం..

**నందికొట్కూరు, ప్రతినిధి ఏప్రిల్ 29 ( రిపబ్లిక్ న్యూస్)** రానున్న రోజుల్లో నందికొట్కూరు పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్కులో పురపాలక సంఘ సమావేశం మంగళవారం ఉ11 గంటలకు మున్సిపాలిటీ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైంది.2వ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ నేను ప్రతి సమావేశంలో చెబుతూనే ఉన్నా వార్డులో వధశాల ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని వేరే చోటికి మార్చాలని ఎమ్మెల్యేను కోరారు.వధశాలకు వేరేచోట ప్రభుత్వ స్థలం 30 సెంట్లు ఉంటే వధశాలకు ఇవ్వాలని తహసిల్దార్ శ్రీనివాసులును ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉంది జీఎల్ ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించాలని కౌన్సిలర్ జాకీర్ అన్నారు.కుక్కల బెడద ఎక్కువగా ఉందని కుక్కల కోసం 5 లక్షలు ఖర్చు చేశారని ఎక్కడెక్కడ ఖర్చు చేశారని మున్సిపాలిటీ కమిషనర్ బేబీని కౌన్సిలర్అబ్దుల్ రవూఫ్



ప్రశ్నించారు. అదేవిధంగా గత రెండు నెలలుగా కౌన్సిల్ సమావేశం ఎందుకు పెట్టలేదని,ట్రాన్స్ ఫార్మర్లకు కంచెలు లేవు ఏమైనా ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యులని ఆయన అడిగారు.రాబోయే రోజుల్లో నందికొట్కూరు పట్టణానికి మంచి శుభవార్త వస్తుందని మార్కెట్ కమిటీ నుండి ఆత్మకూరు రోడ్డు జమ్మిచెట్టు వరకు డివైడర్ లైటింగ్ కొరకు త్వరలోనే మంజూరు అవుతాయని పట్టణాన్ని నందనవనం చేస్తానని పట్టణం ప్రజలకు ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో పట్టణంలో తీసుకు వెళ్తున్న పైపులైన్ పనులను ఊరి బయటనే తీసుకువెళ్లాలని నేను అధికారులను ఆదేశించానని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు.పట్టణ అభివృద్ధి కొరకు అందరం కలిసికట్టుగా సమస్యల్ని పరిష్కరించు కుందామని ఆయన అన్నారు. తర్వాత మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 595లో చాలా సంవత్సరాలుగా ప్రజలు జీవిస్తున్నారని వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు.ప్రభుత్వ ఆర్టీసీ ఉద్యోగికి ఏ విధంగా ఇంటి పట్టా ఇస్తారని అధికారులను ప్రశ్నించగా అధికారులు సమాధానం చెప్పలేకపోయారు.పలు సమస్యల గురించి మీరు ఏమీ పట్టించుకోవడం లేదంటే మున్సిపాలిటీ అధికారులపై మున్సిపాలిటీ చైర్మన్ నిప్పులు చెరిగారు.సీఐలు టి. సుబ్రహ్మణ్యం,వై ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం పై ఐక్యంగా ఉద్యమిద్దాం

## ఉగ్రవాదం రూపు మాపాలి -మే 3 న ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞా చేద్దాం

**కర్నూలు క్రైమ్ ప్రతినిథి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)** ఉగ్రవాదం పై ఐక్యంగా ఉద్యమించాలని ఉగ్రవాదం రూపు మాపాలనిమే 3 న ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞా కార్యక్రమం రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు మంగళవారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ కర్నూల్ నగర ముఖ్య నాయకుల సమావేశం అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ

పహల్గా%శీ%లో ఉగ్రవాద పిరికిపంద చర్య అని భారత ప్రజాస్వామ్యం పైనే దాడిగా భావిస్తూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలని. అఖిల భారత యువజన సమాఖ్య %ూాౌఖీ% 66 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మే 3 న ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించాలని జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు హిందువునే లక్ష్యంగా చేసుకొని అత్యదునిక ఆయుధాలతో వేటాడి వెంటాడి చంపడం చాలా దుర్మార్గమన్నారు. భార్య పిల్లల ముందే తమ కుటుంబీకులను చంపడంతో తీవ్ర భయంతో పరుగులు తీసిన వారిని చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. గతంలో కూడా ఉగ్రవాద ముస్కరలు బహిరంగ ప్రదేశాల్లో బాంబులు పేల్చి అనేకమందిని పొట్టని పెట్టుకోవడం జరిగిందని ఈ ఉన్మాదుల ఆటలు కట్టించకపోతే మరిన్ని ప్రాణాలు గాల్లో కలిసి పోతాయన్నారు. మూడంచల భద్రత కలిగినటువంటి జమ్మూ కాశ్మీర్ లోకి ఉగ్రవాదులు ఎలా ప్రవేశించారు సమగ్రమైన విచారణ చేపట్టి సహకరించిన వారిని వదిలిపెట్టరాదన్నారు.




పహల్గా%శీ% మృతుల్లో ఏపీకి చెందిన వారు ఉండడం మరింత బాధకరమన్నారు. పహల్గా%శీ% దాడిని దుర్మార్గపు చర్యగా భారత ప్రజలు భావిస్తుంటే ఏకంగా ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్ కార్యాలయంలోకి కేక్ తీసుకు వెళుతుంటే భద్రతా సిబ్బంది ఏమి చేస్తోందని ప్రశ్నించారు. పర్యాటకుల మత విశ్వాసాలని ఉగ్రవాదులు తెలుసుకొని పాశవికంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకుడు అఖిల్ , కాశి, మునిస్వామి, కుమారు, శివ, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ సోషల్ మీడియా పార్టీ యాక్టివిస్టులకు శిక్షణా కార్యక్రమాలు.

**కాకినాడ జిల్లా ప్రతినిథి 29 ఏప్రిల్ రిపబ్లిక్ న్యూస్**



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, పార్టీ ఆలోచనలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో, ప్రత్యర్థులకు దీటుగా,గ్రామ/వార్డు స్థాయికి తీసుకొని వెళ్ళి,పార్టీ కార్యకర్తలో కొత్త ఊపును తీసుకొని రావడానికి కన్నబాబు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. ఒక ప్రక్క పార్టీ సోషల్ మీడియాను, మరో ప్రక్క పార్టీ అధికార ప్రతినిధుల సేవలను ఉపయోగించుకొంటున్నారు. కూటమి ప్రభుత్వం చేసే తప్పులను వైఎస్ఆర్ సిపి సోషల్ మీడియా వేదికల ద్వార ఒక ప్రక్క ఎండగడుతూనే, మరో ప్రక్క విశాఖకు చెందిన అధికార ప్రతినిధి మల్లేశ్వరి, రాష్ట్ర పార్టీ మహిళ విభాగం ఉపాదక్షురాలు జమ్మలమడక నాగమణి సోషల్ మీడియా వేదికల ద్వార కూటమి ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. కూటమి ప్రభుత్వ చేస్తున్న తప్పులను, సోషల్ మీడియా ద్వార ఎప్పటికప్పుడు ఎక్కడికి అక్కడే, ఎలా ఎండకట్టడానికి కాకినాడ జిల్లాతో పాటు, ఉత్తరాంధ్ర జిల్లాల వైస్సార్సీపీ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులకు స్వయంగా విలేఖరిగా అనుభవం ఉన్న కురసాల కన్నబాబు త్వరలో శిక్షణా తరగతులను నిర్వహించ బోతున్నారు.ఎప్పటికప్పుడు కన్నబాబు రాష్ట్ర పార్టీ నాయకుల సూచనలు, ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషి అందరి మన్నలను పొందుతుంది.

# కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో ఉండండి.

### ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరుస్తాం..మీ ఆర్థిక స్వావలంబన బాధ్యత కూటమి



**కాకినాడ జిల్లా ప్రతినిధి 29 ఏప్రిల్ రిపబ్లిక్ న్యూస్:** ప్రభుత్వం తీసుకుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో తొండంగి మండలు దానవాయపేట్లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది.ప్రజా సమస్యలను చాలా ఓపికగా అడిగి తెలుసుకున్న యనమల దివ్య ప్రజా వినతులను స్వీకరించారు.సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో తొండంగి మండలం టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు, కాకినాడ పార్లమెంట్ టీడీపీ మత్స్యకార్ల అధ్యక్షులు కోడా వెంకటరమణ, కొయ్య శ్రీనుబాబు, మాజీ జడ్పీటీసి చొక్కా కాసిరావు, చొక్కా బుల్లాబ్బాయి, ఒంటిమావిడి సర్పంచ్ అంగులూరి సుధాకర్, %+వీ% పేట సర్పంచ్ తాటిపర్తి శ్రీను,సూరడా రాంబాబు,గంటా లక్ష్మణ్, బడే మంగ,చొక్కా జగన్నాథం, యజ్జల రమణ, కోడా అప్పలరాజు, చొక్కా మణికుమార్, యనమల లక్ష్మణ్, పక్కుర్తి వంశీకృష్ణ నెమల నాగు, రాజన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ కొట్టాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పేదల కొట్టాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ కొట్టాలను సందర్శించిన డివిజినల్ లెవెల్ పంచాయతీ ఆఫీసర్ శ్రీమతి లక్ష్మి మేడం గారికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు కాలనీ నాయకులు ప్రసాదు అశోకు పుల్లయ్య సిపిఐ కొట్టాలు సందర్శించడానికి వచ్చిన డివిజనల్ లెవెల్ పంచాయతీ ఆఫీసర్ లక్ష్మి మేడం గారికి తో పాటు బి తాంద్రపాడు గ్రామ పంచాయతీ సెక్రెటరీ గోపాల్ కూడా మేడం గారితో పాటు ఉన్నారు, సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా పి రామకృష్ణారెడ్డి మేడమ్ గారితో మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాలు గా ఇక్కడే పేదలు దాదాపు 500 కుటుంబాలు జీవనం చేస్తున్నారని నీళ్లు లేక కరెంటు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే నీళ్ల సమస్యను కరెంటు సమస్యను ఇంటి పట్టాల సమస్యనుపరిష్కరించడానికి తమరు కృషి చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ప్రకారం ఇప్పటికే ప్రభుత్వం పేదలకు ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేసినది కనుక తక్షణమే కష్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే అంగన్వాడీ కేంద్రం హెల్త్ సెంటర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని పైన తెలియజేసిన సమస్యలను తక్షణ పరిష్కరించడానికి కోసం కృషి చేయాలని మేడం గారికి వివరించడం జరిగింది ప్రజలందరూ పాల్గొన్నారు.

# మురుగు కాల్వలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**మంత్రాలయం ఏప్రిల్ 29(రిపబ్లిక్ న్యూస్):-**




కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డిపో నుంచి కోసిగి కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు AP29 Z 2604 నెంబర్ మంగళవారం అదుపు తప్పి డ్రైనేజి కాల్వలోకి దూసుకెళ్ళింది.వివరాలోకి వెళ్ళితే పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామములో అదుపుతప్పి మురుగునీటి కాల్వలోకి దూసుకెళ్లింది.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎవ్వరికి ఏమి జరగలేదు.ప్రయణుకులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సును గ్రామస్థులు కలిసి బయటకు తోశారు. ఎమ్మిగనూరు నుంచి మాలపల్లి వరకు రోడ్డు గుంతలు గుంతలు పడి అద్వానంగా మారింది.దింతో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు వర్షాకాలం రావడంతో రోడ్డు వాహన దారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతారు.ఈ రహదారిలో ప్రయాణం నరకప్రాయంగా తయారైంది. గ్రామంలో రహదారి వెంబడి డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది.

# భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**120 బైక్ సైలెన్సర్స్ ధ్వంసం.**

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సైలెన్సర్ల ను సీజ్ చేసిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు.**

**ట్రాఫిక్ పోలీసులకు టోపిలు , కూలింగ్ గ్లాసెస్ , మూవబుల్ బారికేడ్స్ ను అందజేసిన ... జిల్లా ఎస్పీ.**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)** మంగళవారం కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్దం కలిగించే 120 సైలెన్సర్స్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులకు టోపిలు, కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. కర్నూలు మెడికవర్ హాస్పిటల్ అసిస్టెంట్ జనరల్ మెనేజర్ ఖాధర్ భాషాకు, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో సామాజిక బాధ్యత కలిగిన పబ్లిక్ , ప్రవేట్ సంస్థల వారు ట్రాఫిక్ పోలీసులకు సహాకారం అందిస్తున్నారన్నారు. వేసవి కాలం రావడంతో ట్రాఫిక్ పోలీసులకు మెడికవర్ హాస్పిటల్ వారు కూలింగ్ గ్లాసెస్, టోపిలు ఇవ్వడం జరిగిందన్నారు. ట్రాఫిక్ క్రమబద్దీకరణకు వినియోగించే మూవబుల్ బారి కేడ్స్ ను కెనరా బ్యాంకు వారు కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు అందజేశారన్నారు. కర్నూలు నగరంలో కొంతమంది యువకులు వారి యొక్క ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్స్ అమర్చుకుని, అధిక శబ్దం వచ్చే విధంగా డ్రైవ్ చేయడం తో వారి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 120 బైక్ సైలెన్సర్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు .80 డెసిబల్స్ కంటే అధిక శబ్దము చేస్తున్న బైక్ లను సైంటిఫిక్ పద్ధతిలో నాయిస్ పొల్యుషన్ సామాగ్రిని ఉపయోగించి పట్టుకున్నామన్నారు. ఇటువంటివి పునరావృతం అయితే ఆ వాహనదారులకు జరిమానాలు కూడా విధిస్తామన్నారు.

జరిమానాలు ముఖ్యం కాదని, అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్స్ అమర్చుకోకూడదని అలాంటివి చేయకూడదని యువకులు పోలీసులకు సహాకరించాలన్నారు.

వృద్దులకు , రోగులకు, చిన్న పిల్లలకు ఆకస్మికంగా అధిక శబ్దాలు కలుగుజేస్తే వారి ఆరోగ్యం పై చాలా పరిణామాలుంటాయన్నారు. డిజేల అధిక శబ్దం తో కూడా కొంత మంది అకస్మాత్తుగా గుండెపోటుతో చని పోయిన సంఘటనలు చూస్తున్నామన్నారు. అధిక శబ్దం చేసే సైలెన్సర్స్ వాహనదారులకు విక్రయించే షాపుల యజమానులు , వాటిని బిగించే మెకానిక్ ల పై కూడా దాడులు నిర్వహించి , చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు ఒన్ టౌన్ సిఐ రామయ్యనాయుడు , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు , ఆర్ ఐ నారాయణ, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.









## వేసవి సెలవులకు వస్తూ...

# తిరిగిరాని లోకానికి

**మృత్యువడిలో తండ్రి కూతురు**

**కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి**

**విలువిలలాడుతున్న భార్యా ముగ్గురు పిల్లలు**

**పిల్లలు పోషణ కొరకు..**

**దాతలు కోసం ఎదురుచూపు**

**దేవనకొండ ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** రోడ్డు ప్రమాదంలో ఈనెల 23వ తారీఖున ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు దుర్మరణం చెందిన సంఘటన అనేకులను కలిసి వేసింది. విషయానికొస్తే... కర్నూలు జిల్లా, ఆస్పరి మండలం, ముత్తుకూరు గ్రామానికి చెందిన వడ్డే ఈరన్న(45) ఇతనకు భార్య ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. ఇతనికి ఒక సెంటు భూమి కూడా లేనందున కూలి పనులకు వెళ్ళుతూ కుటుంబాన్ని పోషించేవాడు. తన కూతురు శ్రావణి (14) ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఆమెకు వేసవి సెలవులు రావడంతో తన తండ్రి తనను ఇంటికి తీసుకొని రావటానికి వెళ్లి, తండ్రి కూతురు తిరిగి వస్తుండగా పెద్ద హెూతూరు గ్రామ సమీపంలో మృత్యువు లారీ రూపంలో వచ్చి తండ్రి, కూతురు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఆ తండ్రి, కూతురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆ కుటుంబ పెద్దదిక్కును, తన కూతుర్ని కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఆ కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు లేనందువల్ల భార్య రాధమ్మ ముగ్గురు పిల్లలు కన్నీరు మున్నేరు అయిపోతున్నారు. తల్లి పిల్లల్ని ఓదార్చాలా.. పిల్లల తల్లిని ఓదార్చాలా.. తెలియని పరిస్థితిలో ఆ కుటుంబం నెలకొంది. ఒకపక్క పేదరికంతో అల్లాడుతుంటే మరోపక్క పిల్లలు పరిస్థితి ఏమవుతుందో అని ఆ తల్లి కుమిలిపోతుంది. ఏ బంధువులు కూడా ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు రాకపోవడంతో ఆమె బ్రతుకు మీద ఆశలు విడిచిపెట్టింది. నేను చస్తే నా పిల్లల అనాధలు అవుతారని తన ఊపిరిని బిగు పట్టుకొని జీవిస్తుంది. ఆ కుటుంబం పోషణ కొరకు ఎవరిని నోరు తెరిచి సహాయం అడగలేక, పిల్లల్ని పోషించుకోలేక, స్థితి మతం అవుతుంది. విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన జనసేన నాయకులు కురువ మహేష్ తనకున్న పరిచయాలతో ఆ కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబంతో అతను మాట్లాడుతూ ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప త్వరలో కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తున్నాడని జనసేన పార్టీ తరఫునుండి మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు. మరియు చిప్పగిరి కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలులు, విద్యార్థినిలు తన తోటి విద్యార్థిని శ్రావణి కుటుంబానికి 22,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గ్రామ పెద్ద ఆర్ఎంపీ డాక్టర్ హనుమంతు మాట్లాడుతూ ఆ కుటుంబని పోషించే పెద్దను, చేతి కందిన కూతురును కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కతోచన స్థితిలో ఉందని వారికి ఎకరా పొలం కూడా లేదని కూలి పనులకు వెళ్లి జీవనం సాగించే వారిని అలాంటి కుటుంబానికి ఆ దేవుడు ఇంత దారుణం వడి కట్టడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఈ కుటుంబానికి అండగా కులాలకు, మతాలకు, రాజకీయాలు అతిథంగా దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.





# వైద్య ఆరోగ్య శాఖ లోని NHM కింద పనిలో వున్న CHOలు జీతాభాత్యాల సమస్యల పై చిత్తూర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన






**చిత్తూర్ ప్రతినిధి 29 ఏప్రిల్ ( రిపబ్లిక్ న్యూస్ ):**ఈ రోజు చిత్తూర్ జిల్లా కేంద్రం లోని జిల్లా కలెక్టర్ కర్యాలయం ఎదుట వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ కింద వృత్తి బాధ్యతలో వున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు లు, 'గత 2 సంవత్సరాలుగా వారి జీతాభాత్యాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నామని తమ రెండవ రోజు నిరసన కార్యక్రమం కొనసాగించారు , దీనికి సంబంధించి మీడియా తో చిత్తూర్ సి. ఎచ్. ఓ. ల ప్రధాన కార్యదర్శి కీర్తి మాట్లాడుతూ, వారి డిమాండ్లు ని తెలిపారు :1)"6 సంవత్సరాలు దాటిన %CHO% లను క్రమంబద్ధికరించాలి,

2)%NHM% లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి,

3)ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి,

4) ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి,

5)ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి.

ఈ డిమాండ్ లను తీర్చే వరకు తాము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియచేసారు . ఈ నిరసన కార్యక్రమంలో చిత్తూర్ జిల్లా (%CHO%)ల ప్రెసిడెంట్ కల్పనా , జనరల్ సెక్రటరీ కీర్తి , సభ్యులు అరుణ , దివ్య ,సుకన్య, నికిత , సుధీర్ , రసీదు , అన్నపూర్ణ ,తదితరాలు పాల్గొన్నారు!

# గొడిసెలపేట బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలి

## - గ్రామ 9,10వ వార్డు బీసీ కాలనీ వాసుల విజ్ఞప్తి





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామ బీసీ కాలనీ 9,10 వ వార్డుల్లో సీసీ రోడ్డు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో ఈ దారి గుండా నడవడానికి అష్ట కష్టాల పాలవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో అన్ని గ్రామాల్లో అన్ని వాడల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతుండగా, మా గ్రామంలోని బీసీ కాలనీ వాసులు ఇలాంటి అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదని వాపోతున్నారు. ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి, గొడిసెలపేట బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని గొడిసెల పేట 9,10వ వార్డు( బీసీ కాలనీ ) కోరుతున్నారు.

# శంకర భగవత్పాదుల జయంతి వేడుకలు ప్రారంభం





**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 29(రిపబ్లిక్ న్యూస్)** వైశాఖ శుద్ధ పంచమి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణం, మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, మే 2వ తేది శుక్రవారం శ్రీ ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు భక్తితత్త్వంపై విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రవచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

## ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ




హైదరాబాద్, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

----------

# పెద్ద వయసులోనూ టీకాలు అవసరమే

**16 నుంచి 60 ఏళ్ల వరకు తప్పక తీసుకోవాలి**

**సరికొత్త ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ**

**యువతలో పెరుగుతున్న అవగాహన**

**అన్ని వయసుల వారికీ ఇవి ఉపయుక్తం**

**కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన**




**హైదరాబాద్,: ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)**

టీకాలు వేయించుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ అవసరమేనని, పిల్లలకు చిన్నతనంలో వేయించినా.. తర్వాత పెద్ద వయసులో కూడా కొన్ని రకాల టీకాలు వేయించుకోవాల్సి ఉంటుందని కామినేని ఆస్పత్రి వైద్యనిపుణులు చెప్పారు. ప్రధానంగా కొవిడ్ తర్వాతి కాలంలో అనేక రకాల ఇన్ఫెక్షన్లు, వాటిలోనూ కొత్త కొత్త రకాలు వస్తున్నాయని, అందువల్ల వాటన్నింటి నుంచి దీర్ఘకాలంలో రక్షణ పొందాలంటే తప్పనిసరిగా కొన్ని రకాల టీకాలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 24 నుంచి 31 వరకు అంతర్జాతీయ టీకాల వారోత్సవం సందర్భంగా ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్, విభాగాధిపతి డాక్టర్ ఎం. స్వామి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు, కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ పటేల్ విలేఖరులతో మాట్లాడారు. ముందుగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ, "పిల్లలకే కాదు.. పెద్దలకూ టీకాలు వేయించుకోవడం అవసరమే. ముఖ్యంగా కొవిడ్-19 వచ్చినప్పటి నుంచి పెద్దవారికి టీకాల ప్రాధాన్యం గురించి కొద్దిగా అవగాహన వస్తోంది. అయితే, టీకాలు వేయించుకోవడం వల్ల తమకు సమస్యలు వచ్చాయని చెప్పేవారూ లేకపోలేరు. సాధారణంగా ఇలా కేవలం టీకా తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యా రాదు. అప్పటికే వారికి ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే, ఒక్కోసారి అవి బయటపడేందుకు అవకాశం ఉంటుంది. అంతేతప్ప ఈ టీకా వేసుకోవడం వల్ల వేరే సమస్య వచ్చిందని అనుకోవడం పొరపాటు. ప్రస్తుత తరుణంలో అనేక కొత్తరకాల ఇన్ఫెక్షన్లు, సమస్యలు వస్తున్నాయి. అలాగే జీవనశైలి వ్యాధుల వల్ల కొందరిలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. అలాంటప్పుడు కూడా ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం ఎక్కువ అవుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ వైద్యుల వద్దకు వెళ్లి, టీకాలపై అవగాహన పొంది, తమకు ఏవేం అవసరమో అవన్నీ కాలానుగుణంగా తీసుకోవాలి" అని సూచించారు. కానీ ఇప్పుడు అలా లేదు. మధుమేహం, రక్తపోటు, గుండె సమస్యలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అప్పుడు కొత్త ఇన్ఫెక్షన్లు వస్తాయి. అవి రాకుండా టీకాలు నిరోధిస్తాయి. అవికాక న్యుమోనియా, ఇన్ఫ్లుయెంజా లాంటి టీకాలు దాదాపు ప్రతి సంవత్సరం తీసుకోవాలి. ఎందుకంటే, ప్రతి సంవత్సరం వాటిలో కొత్త రకాల వేరియంట్లు వస్తున్నాయి. వాటిని అడ్డుకోవాలంటే కొన్ని టీకాలు ప్రతియేటా తీసుకోవాల్సిందే. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఉదరంలో గాయమైతే కొందరికి ప్లీహం తీసేయాల్సి ఉంటుంది. నిజానికి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేది ప్రధానంగా ప్లీహమే. అది లేనప్పుడు ఇన్ఫెక్షన్లు నిరోధించాలంటే తప్పనిసరిగా కొన్ని టీకాలు తీసుకోవాలి. మనకి సమస్య రాదులే, మనకెందుకులే అని చాలామంది టీకాల మీద అంతగా దృష్టి పెట్టరు. 60 ఏళ్లు దాటిన తర్వాత పిల్లలు తమ రోగనిరోధక శక్తి తగ్గిందని చెబుతున్నారని, ఏం చేయాలని అడుగుతారు. అప్పుడు వారికి న్యూమోకోకల్, ఇన్ఫ్లుయెంజా, ఇతర టీకాలు ఇస్తుంటాం. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెరిగితేనే ఈ టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు." అని చెప్పారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, "మహిళల్లో పునరుత్పాదక వయసు వరకు కొన్ని టీకాలు వేస్తారు. గర్భిణులుగా ఉన్నప్పుడు మూడో నెల దాటిన తర్వాత టెట్నస్, ఎంఎంఆర్, డీపీటీ లాంటివి తీసుకోవాలి. 27 ఏళ్ల లోపు హెచ్పీవీ వ్యాక్సిన్ కనీసం ఒక డోసు తీసుకోవాలి. లేకపోతే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. తర్వాత పరిస్థితులు, లక్షణాలను బట్టి మొత్తం రెండు లేదా మూడు డోసులు ఇస్తారు. పునరుత్పాదక వయసు దాటిన తర్వాత పురుషులకు ఇచ్చే ఇతర టీకాలు వీరికి కూడా ఇస్తారు" అని వివరించారు.

# శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు

## జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న శక్తి టిమ్ బృందాలు





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా శక్తి టిమ్ బృందాలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.నంద్యాల పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు, తాలూకా ఎస్ఐ ధనమ్మ, బనగానపల్లే గ్రామ, వార్డు మహిళా కార్యదర్శులతో, టౌన్ లోని తెలుగుపేట నందు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి, ఆత్మకూర్ నందు శక్తి టిమ్ బృందాలు శక్తి ఆప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెల్ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆపద సమయాల్లో యాప్ ని ఓపెన్ చేసి దానిలో ఉన్న ఎస్ఓఎస్ బటన్ నొక్కడం ద్వారా గానీ (లేదా) యాప్ లోని "హ్యాండ్ గెస్చర్" అనే సదుపాయాన్ని ఉపయోగించి ఫోనును అటూ - ఇటూ ఊపి కూడా పోలీస్ వారి సహాయాన్ని పొందవచ్చు.అంతేకాక వీటితో పాటు అదృశ్యమైన చిన్నారుల ఆచూకీ కనిపెట్టడం, బహిరంగమద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాలవినియోగం, పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపైన కూడా ఫిర్యాదు చేయవచ్చునని వివరించడం జరిగింది. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు అనగా మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాల గురించి దయచేసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగించిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్‌లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోనో షేర్ చేయరాదని ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు గాని సైబర్ క్రైమ్ అనే వెబ్ సైట్ లో గాని ఫిర్యాదు చెయ్యవచ్చని తెలియజేశారు.

# పింఛన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా, మంచి ప్రవర్తన తో మెలగాలి

# పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 29: (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా, మంచి ప్రవర్తన తో మెలగాలని, పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించారు..మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పెన్షన్ పంపిణీ పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన ఎలా ఉంది, మీరు పింఛన్ తీసుకునేటప్పుడు ఏదైనా అవినీతిని గమనించారా అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయించడం జరిగిందని, ఇందులో గత 3,4 నెలల్లో ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులను సమావేశానికి పిలిచామని తెలిపారు.. 4000 మంది పెన్షన్ పంపిణీ అధికారులకు గాను 32 మందిపై మూడు సార్లు కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.. ఇకపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని, పెన్షన్ పంపిణీ చేసే అధికారులు జాగ్రత్తగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజల కోసం మనం పని చేస్తున్నామని, ప్రజలు ఇచ్చే డబ్బుతోనే మనకు ప్రభుత్వం వేతనాలు ఇస్తుందని, కాబట్టి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదగా మాట్లాడాలని, మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఐదు మంది సిబ్బంది మీద అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ప్రభుత్వం పేదలకు నెలకు 4000 రూపాయలు ఇస్తే అందులో నుంచి డబ్బు తీసుకోవడం చాలా ఘోరమైన పని అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. ఈ ఐదుగురి మీద విచారణ చేయాలని, డిఆర్ డి ఎ పిడి ని ఆదేశిస్తూ, అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..ఫిర్యాదులు ఎందుకు వచ్చాయని పెన్షన్ పంపిణీ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని సమస్యల గురించి వారు వివరించగా, పెన్షన్ పంపిణీ సమయంలో మీకు వస్తున్న ఇబ్బందులను ఎంపీడీవోలకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా గ్రామాల్లో ఆయా ప్రదేశాలకు టైమ్ స్లాట్ కేటాయించి, వారికి ముందే సమాచారం ఇచ్చి ఆ సమయానికి అక్కడికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ పనులకు వెళ్లే శ్రామికులకు ముందుగానే పెన్షన్ ఇచ్చే సమయాన్ని వారికి తెలియజేసి, వారికి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు..అంతకుముందు జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2 లక్షల 38 వేల పెన్షన్లను ప్రతినెల పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా పంపిణీ చేయాలని, ప్రజల మనసు గెలుచుకునే విధంగా పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జెడ్పిసిఈఓ నాసర రెడ్డి, ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

# పోరు బాటకు సిద్ధమంటున్న విద్యార్థి సంఘాలు

## ఆర్ యూ లో విద్యార్థుల సర్టిఫికెట్ల రగడ....!! వీసీలు వచ్చిన తప్పని తిప్పలు...... యూనివర్సిటీ పై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై ఉండదా.... విద్యార్థి సంఘాలు మండిపాటు....




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సర్టిఫికెట్ల అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు నేడు అధికార పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా విద్యార్థులకు అధికారులు మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు తగిన సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన బాధ్యత కాలేజీ యజమాన్యం దే అయితే ప్రైవేట్ కాలేజీలో యజమాన్యం వ్యవస్థ విద్యార్థులతో డబ్బులు వసూలు చేసి మేము ఉన్నత అధికారులకు ఇవ్వాలని మీరు ఇవ్వకపోతే మీ సర్టిఫికెట్లు మేము ఇచ్చేది లేదు అని తెగేసి చెబుతున్నారు .రాయలసీమ యూనివర్సిటీలో ఒక సామాన్య విద్యార్థి అతని సర్టిఫికెట్లు అడుగుతే నెల రోజులవుతుంది ఇన్ని రోజులు గాడిదలు కాస్తున్నారా అని అధికారులు విద్యార్థుల పై మండిపడుతున్నారు.

### రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వివరణ:



విశ్వవిద్యాలయంలో గతంలో జరిగిన పొరపాట్లు మాకు తెలియదు నేను కొత్తగా వచ్చిన విసి ని తెలియజేశారు ఇలాంటి పొరపాట్లు పునరావతం కాకుండా కట్టదిడ్డమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.....

### రాయలసీమ పరిరక్షణ సమితి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు



యూనివర్సిటీని అభివృద్ధి నడపడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు మేలు చేయాల్సిన అధికారుల విద్యార్థులపై నోరు మెదుపుతున్నారు విద్యార్థులకు ఇవ్వాల్సిన సర్టిఫికెట్ లో ఎందుకు ఇంత అలసత్వం వహిస్తున్నారు కావున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు

# మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 29, రిపబ్లిక్ న్యూస్:-**మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించి వారి ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2025-26 ఆర్థిక సంవత్సర మహిళల వ్యవస్థాపకత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా పిడి నాగశివలీల, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటునిచ్చి ప్రోత్సహించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా చేయూత నిస్తోందన్నారు. జిల్లాలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రెంటల్ షాప్స్, సర్వీస్ సెక్టార్ క్రింద 334 యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందులో జిల్లా కేటాయించిన 1747 యూనిట్ల నెలకొల్పనకు మెప్మా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఓఎన్డిసి సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. నంద్యాల జిల్లా అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉండే విధంగా ఉత్పత్తులను తయారు చేసేలా మహిళలను ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా అన్ని మున్సిపల్ ఏరియాల్లో మున్సిపల్, మెప్మా సహకారంతో కలంకారీ క్లాత్ తెప్పించి మహిళలకు నైటీలు, పెట్టికోట్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా ఎక్కువ శాతం మహిళలకు ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. మెప్మా, తృప్తి క్యాంటీన్ వారి సహకారంతో త్వరలో తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కలెక్టరేట్, అన్ని మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే 961 ఉత్పత్తులను కలెక్టర్ ఆన్లైన్ లో పరిశీలించారు.

# సాగు నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 29 , రిపబ్లిక్ న్యూస్ :-**
ఏళ్ల తరబడి పేరుకుపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాగు నీటి పన్ను వసూళ్లు, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగు చేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసి కెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలకు, ఎస్ఆర్బిసి ద్వారా 1,53,034.8 ఎకరాలకు, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయర్ ద్వారా 740.21 ఎకరాలకు, శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 40,056.79 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం దాదాపు 20 కోట్ల డిమాండ్ మేర సాగునీటి పన్ను వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360 గ్రామాల నుండి నీటి పన్ను వసూలు చేయడం జరుగుతోందని మిగిలిన 104 గ్రామాలకు నీటి పన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి పన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని పెండింగ్ ఉన్న 24 గ్రామాల వివరాలను కూడా బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పాత బకాయిలు, 1431 ఫసిలి వరకు నీటి పన్ను మొత్తం దాదాపు 20 కోట్ల రూపాయలుగా లెక్కించడం జరిగిందని, లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ




లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదల శాఖ సూపరింటెండ్ ఇంజనీర్లు రెడ్డి శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి పట్టుదలకు హ్యాట్సాఫ్

### చంద్రబాబు ప్రశంసలు



అమరావతి, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కానిస్టేబుల్ ఉదయ కృష్ణారెడ్డి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 350 ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ఉదయ కృష్ణారెడ్డి సక్సెస్ స్టోరీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఉదయ కృష్ణారెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. ’ కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌గా ఎదిగిన ఉదయ కృష్ణారెడ్డి ప్రయాణం.. ధైర్యం, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తోంది. సాధించాలనే పట్టు-దల ప్రతీ అడ్డంకిని బద్దలు కొడుతుంది. కొత్త చరిత్రను రాస్తుంది. భవిష్యత్తు పట్టు- వదలకుండా పని చేసే వారిదే ’ అని పేర్కొన్నారు.

----

# నేడు అక్షయతృతీయ పుణ్యతిథి

### శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ



**తిరుమల,, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫలవంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.

# ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతం పెంపుదల





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
24 వ సం లో డిసెంబర్లో ఇంజనీరింగ్ కార్మికులు జీతం పెంపుదల కోసం సమ్మె చేయడం అదే నెలలో డిసెంబర్ 18న చర్చల కొరకు %C &D M A% అయినటువంటి హరినారాయణ మరియు %ENC% సమక్షంలో రాష్ట్ర కమిటీతో చర్చలు జరిగినవి. అప్పుడు %C & D M A% అయినా హరినారాయణ గారు ఇంజినీరింగ్ కార్మికుల కోరికలు న్యాయమైనవి మరియు సమ్మతమయినవి అని చెప్పి మీ కోరికలను ఫిబ్రవరి లేదా మార్చి లోపల (2025) మరొక రెండు దపాలు చర్చలు జరిపి వీలైనంత తొందరగా మీ జీతాల పెంపుదల ప్రభుత్వం వారితో మాట్లాడి మంత్రిగారి సమక్షంలో ఆమోదం కొరకు కమిటీతో చర్చలు జరుపుతామని తెలిపి ఉన్నారు. హరినారాయణ చర్చలు జరిగిన కొన్ని రోజులకే %C & D M A% హరినారాయణ గారిని మరియు %హీూ ఁ ఖణ% కన్నబాబు బదిలీ చేసారు. ఈ పరిణామాల తరువాత ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఇంజనీరింగ్ రాష్ట్ర కమిటీ కొత్తగా నియమితులైన పి సంపత్ కుమార్ గారిని అలాగే %హీూఖణ% కలవడం జరిగింది. అక్కడ అధికారులు మంత్రి గారిని కలవమని చెప్పి ఉన్నారు. అప్పటినుండి మంత్రి కలసి ఇంజనీరింగ్ కార్మికుల జీతాలపెంపుదల విషయాన్నీ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటివరకు కూడ ఎటువంటి సమాచారం గాని రాష్ట్ర కమిటీకి రానందువలన విధి లేని పరిస్థితులలో సమ్మెలోకి వెళ్ళుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల సమ్మె నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపల మమ్మల్ని చర్చలకు పిలిచి మా న్యాయమైన కోరికలను తీర్చాలని కోరుకొంటున్నాము. లేని యడల మేము చేయబోయే నిరవధిక సమ్మెకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. 07-05-2025 తరువాత ఎప్పుడైనా ఏ రోజైన అత్యవసర విభాగాలైన నీటి సరఫరా మరియు వీధి దీపాల విభాగాలను కూడా ఆపి వేసి నిరవధిక సమ్మెకు పూనుకొంటామని తెలుపుతున్నాము.

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

### మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ

అమరావతి, **ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు- మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.

# సంగమేశ్వరం, కొలనుభారతీ పుణ్య క్షేత్రాలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు.





**నంద్యాల, ఏప్రిల్ 29, రిపబ్లిక్ న్యూస్ ::**
నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అటవీ సమీపంలోని కృష్ణా నది ఒడ్డున వెలసిన సప్త నదుల కలయిక, నివృత్తి సంగమంగా ఉన్న పురాతన శ్రీ లలితా సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. సంగమేశ్వర ఆలయ ప్రధానార్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పూర్ణకుంభ స్వాగతం పలికి మూల విరాట్ శ్రీ లలితా సంగమేశ్వర స్వామి వార్లకు బిల్వార్చన, జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు.అలాగే కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలోని నల్లమల అరణ్యంలో చారుఘోషిని నది ఒడ్డున వెలసి ఏకంగా దేశం పేరుతో ప్రఖ్యాతిగాంచి నిత్య పూజలు అందుకుంటున్న చదువులతల్లి సరస్వతీ ఆలయం శ్రీ కొలనుభారతీ ఆలయం, సప్త శివాలయాలు, శ్రీ జనార్ధనస్వామి ఆలయాల్లో మంగళవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. కొలనుభారతీ ఆలయ పూజారులు శ్రీనివాసశర్మ, చక్రపాణి శర్మలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీ కొలను భారతమ్మకు, సప్త శివాలయాల్లో, శ్రీ జనార్ధన్ స్వామి వార్లకు పూజలు చేయించి తీర్థ ప్రసాదం అందించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశీర్వాదించారు.
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంగమేశ్వరం, కొలను భారతీ పుణ్య క్షేత్రాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.

# గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!



సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త. విరూపాక్ష తర్వాత సంయుక్త డిమాండ్, క్రేజ్ మరింత పెరిగాయి. దీంతో అమ్మడికి ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. విరూపాక్ష తర్వాత రెండోసారి కళ్యాణ్ రామ్ తో డెవిల్ సినిమా కోసం జతకడితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే సంయుక్త నుంచి డెవిల్ తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. సంయుక్త చేతిలో పలు ప్రాజెక్టులున్నప్పటికీ గతేడాది మాత్రం తన నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు.గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి. ఆ ఆరు ప్రాజెక్టుల్లో మూడు మైథాలాజికల్ సినిమాలే అవడం విశేషం. వాటిలో నిఖిల్ తో చేస్తున్న స్వయంభు, బెల్లంకొండ శ్రీనివాస్ హైంధవ, బాలయ్యతో చేస్తున్న అఖండ2 ఉన్నాయి. ఇవి కాకుండా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారీతో పాటూ బాలీవుడ్ లో మహారాగ్ని క్వీన్స్ ఆఫ్ క్వీన్స్, మలయాళంలో రామ్ అనే సినిమా కూడా చేస్తోంది సంయుక్త. వాటిలో నారీ నారీ నడుమ మురారి సినిమా ఈ సమ్మర్ లో రిలీజ్ కానుండగా, అఖండ2 సెప్టెంబరులో రిలీజ్ కానుంది. ఎంతలేదన్నా ఈ ఇయర్ సంయుక్త నుంచి మూడు సినిమాలు రావడం పక్కా అని ఆమె లైనప్ చూస్తుంటే అర్థమవుతోంది.

# వివాదంలో విజయ్ దేవరకొండ...

## గిరిజన సంఘాల తీవ్ర ఆగ్రహం!



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటలపై గిరిజన సంఘాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమను కించపరిచేలా విజయ్ మాట్లాడారని, వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... ఇటీవల తమిళ నటుడు సూర్య నటించిన ఒక సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కశ్మీర్‌లోని పహల్గామ్ ఘటనపై స్పందించారు. ఉగ్రవాదులకు సరైన విద్యను అందించి, వారి ఆలోచనా విధానాన్ని మార్చడమే దీనికి పరిష్కారమని అన్నారు. 500 ఏళ్ల క్రితం గిరిజనులు (ట్రైబల్స్) ఘర్షణ పడినట్లుగా కశ్మీర్‌లో దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ట్రైబల్స్ అనే పదం వాడటంపై గిరిజన సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

500 సంవత్సరాల క్రితం కేవలం గిరిజనులు మాత్రమే ఘర్షణ పడినట్టుగా విజయ్ మాట్లాడటం సరికాదని వారు పేర్కొంటున్నారు. ఉగ్రవాదుల చర్యలను ప్రత్యేకంగా గిరిజనుల నాటి ఘర్షణలతో పోల్చడం తమను కించపరచడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గిరిజన సంఘాల ప్రతినిధులు తెలిపారు.

ఈ నేపథ్యంలో, విజయ్ దేవరకొండ తక్షణమే గిరిజన సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన విజయ్, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ ఆయన క్షమాపణ చెప్పని పక్షంలో, తాము క్షమించేది లేదని గిరిజన సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదంపై విజయ్ దేవరకొండ ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# వాటర్ ఫాల్‌లో పడి మృతి చెందిన 'ఫ్యామిలీ మ్యాన్ 3' నటుడు



త్వరలో రాబోతున్న వెబ్ సిరీస్ 'ఫ్యామిలీ మ్యాన్ 3' నటుడు రోహిత్ బాస్ఫోర్ జలపాతంలో పడి మృతి చెందాడు. ఆదివారం గువాహటిలోని గర్భంగా వాటర్ ఫాల్స్ సమీపంలో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. ఏప్రిల్ 27న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఘటన జరిగినట్టు పోలీసులు తెలిపారు. తన సహచరులు 9 మందితో కలిసి రోహిత్ వాటర్ ఫాల్స్ వద్దకు పిక్‌నిక్‌కు వెళ్లాడని, ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అతడు అందులో పడి మరణించాడని పేర్కొన్నారు.

సాయంత్రం 4 గంటల సమయంలో తమకు సమాచారం అందిందని, 4.30 గంటలకు ఘటనా స్థలానికి చేరుకున్నామని రాణి పోలీస్ అవుట్ పోస్టు పోలీసులు తెలిపారు. దాదాపు 6.30 గంటలకు రోహిత్ మృతదేహాన్ని ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వెలికి తీశారని చెప్పారు. ఆయన మృతి వెనుక ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. అయితే, రోహిత్ కుటుంబ మాత్రం అతడి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అతడిని మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లారని, మధ్యాహ్నం 12 గంటల వరకు అతడి ఫోన్ ఆఫ్‌లో ఉందని తెలిపారు. రోహిత్‌కు ఈత కూడా రాదని వివరించారు.

# సమ్మర్ కి పర్ఫెక్ట్ సినిమా ఇది..!

టాలీవుడ్ హీరోల్లో కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ ప్రేక్షకుల నుంచి సూపర్ అనిపించుకుంటున్న హీరో శ్రీ విష్ణు. అతను లీడ్ రోల్ లో ఇవానా, కెతిక శర్మ హీరోయిన్స్ గా నటించిన సినిమా చసింగిల్. ఈ సినిమాను కార్తీక్ రాజు డైరెక్ట్ చేయగా గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో విద్య కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి ఈ సినిమా నిర్మించారు. మే 9న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ ని నేడు రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి నిర్మాత అల్లు అరవింద్ అటెండ్ అయ్యారు. చసింగిల్ ట్రైలర్ ఇలా రిలీజ్ అయ్యిందో లేదో అలా ఆడియన్స్ కి నచ్చేసింది. శ్రీవిష్ణు మరోసారి ఫన్ ఫిల్డ్ ఎంటర్టైనర్ ఈసారి ఇద్దరు అమ్మాయిలతో కలిసి చేయబోతున్నాడు. ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత అల్లు అర్వింద్ మాట్లాడుతూ ఈ సినిమా కథ కార్తీక్ రాజు చెప్పినప్పుడే చాలా నవ్వుకున్నానని అన్నారు. ఇద్దరు గెంతులేసే అబ్బాయిలు.. ఇద్దరు అందమైన అమ్మాయిలు చేసే హంగామా బాగుంటుందని అన్నారు. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ బాగుంటుంది.. అతనితో వెన్నెల కిషోర్ కాంబినేషన్ ఇంకా బాగుంటుందని అన్నారు అల్లు అరవింద్. ఇక ట్రైలర్ లో ఆడవాళ్లను కాక్రోచ్ తో పోల్చిన డైలాగ్ ఉంది. అటామిక్ బాంబ్ పేలినా కాక్రోచ్ కి ఏం కాదు. అంత బలంగా ఆడవాళ్లు ఉంటారని పాజిటివ్ గా వాడిన డైలాగ్ అది. దాన్ని ఎవరు తప్పుగా



భావించవద్దు అని అన్నారు అల్లు అరవింద్. ఈ క్రమంలోనే సమ్మర్ కి ఫ్యామిలీతో సినిమా చూద్దమనుకునే వాళ్లు ఉంటారు.. ఈ ఎండలకి ఎయిర్ కండీషన్స్ లో కాసేపు కూర్చుందాం అనుకునే వాళ్లు ఉంటారు. అందుకే ఈ సమ్మర్ కి బాగా సూటయ్యే సినిమా సింగిల్. మే 9న మీరు డెఫినెట్ గా సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని అన్నారు అల్లు అరవింద్.

గీతా ఆర్ట్స్ నుంచి బన్నీ వాసు బయటకు వెళ్తున్నాడన్న వార్తపై కూడా స్పందించారు అల్లు అరవింద్. బన్నీ వాసు, విద్య ఇద్దరు గీతా ఆర్ట్స్ కి రెండు కళ్ళ లాంటి వారని అన్నారు. అల్లు అరవింద్ చెప్పారని కాదు కానీ సింగిల్ ట్రైలర్ చూస్తే శ్రీవిష్ణు మరో సూపర్ హిట్ కొట్టడం గ్యారెంటీ అనిపించేలా ఉంది. సమ్మర్ కి బెస్ట్ ఎంటర్టైనర్ గా నిలిచేందుకు చసింగిల్ వస్తుంది.

# అభిమానులకు క్షమాపణ చెప్పిన సల్మాన్ ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్, ఇతర తారలు పాల్గొనాల్సిన ప్రతిష్ఠాత్మక లండన్ ఈవెంట్ 'బాలీవుడ్ బిగ్ వన్' వాయిదా పడింది. మే 4, 5 తేదీలలో లండన్‌లో అట్టహాసంగా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు నిర్వాహకులు నిర్ణయించారు. ఈ విషయాన్ని సల్మాన్ ఖాన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.పహల్గామ్ ఘటన నేపథ్యంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో అందరి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈవెంట్‌ను వాయిదా వేయడమే సరైనదని భావించినట్లు సల్మాన్ ఖాన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. లండన్‌లోని అభిమానులు ఈ ప్రదర్శన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ఈ వాయిదా నిర్ణయం వారిని నిరాశపరుస్తుందని తనకు తెలుసని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అభిమానులందరికీ సల్మాన్ క్షమాపణలు తెలిపారు. ప్రజల భద్రత, శ్రేయస్సు తమకు అత్యంత ముఖ్యమని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సల్మాన్ వివరించారు. వీలైనంత త్వరలోనే ఈవెంట్ కొత్త తేదీలను ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వాస్తవానికి, ఈ 'బాలీవుడ్ బిగ్ వన్' కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌తో పాటు మాధురీ దీక్షిత్, వరుణ్ ధావన్, టైగర్ ష్రాఫ్, కృతి సనన్ వంటి పలువురు ప్రముఖ బాలీవుడ్ తారలు పాల్గొని ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంది.



# 'శర్వా38'లో కీలక పాత్రలో..

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'శర్వా 38'ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం లో అనుపమ పరమేశ్వరన్ ని హీరోయిన్ గా ప్రకటించిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు కీలక పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశా రు. ఇది ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ పవర్‌ని జత చేసింది. ఈ పవర్‌ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ ఛాయిస్. అనుపమ, డింపు ల్ ఇద్దరూ మంచి పాత్రలను పోషిస్తున్నారు. 1960లో ఉత్తర తెలంగా ణ, -మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన ఈ సినిమా ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హై-స్టేక్స్ పీరి యడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.






# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమా విడుదల తేదీ కన్ఫార్మ్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కేజీఎఫ్, సలార్ చిత్రాల డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 'ఎన్టీఆర్31'గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ నెల 22 నుంచి తారక్ కూడా ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. అయితే, తాజాగా ఈ సినిమా గురించి మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. విడుదల తేదీని ప్రకటించారు.

ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక, పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.

# రైతే రాజు...



## రైతుకు అండగా రాయితీకి సేద్యపు యంత్రాలు

- జిల్లాకు రూ.2.86 కోట్ల సబ్సిడీ నిధులు
- 611 మంది రైతుల నుంచి దరఖాస్తులు
- అధికారుల జేబుల్లోకి రాయితీ నిధులు



**కర్నూలు బ్యూరో, ఏప్రిల్ 29 ( రిపబ్లిక్ న్యూస్):**

రైతే రాజు రైతుకు పండగ రాయతి యంత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. 611 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.
వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.
వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కూటమి ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను రైతులకు రాయితీపై ఇస్తోంది. జిల్లాలకు వ్యవసాయ యాంత్రీకరణ కోసం సబ్సిడీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది. వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల నుంచి 611 దరఖాస్తులు వచ్చాయి. అయితే.. వీటి ధరలు నిర్ణయించడంలో అధికారులు చేతివాటం కారణంగా సబ్సిడీ నిధులు దారి మళుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.

### ప్రధాన జీవనాధారం వ్యవసాయం

జిల్లాలో ప్రధాన జీవనాధారం వ్యవసాయం. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 4,19,221 హెక్టార్లు ఉంది. ప్రధానంగా పత్తి, వేరుశనగ, మిరప, కంది.. తదితర పంటలు సాగు చేస్తున్నారు. మరో 55 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండిస్తున్నారు. అనధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 4,500 ట్రాక్టర్లు, 2,500 వరకు రోటోవేటర్లు, 25 వరకు వరి కోత మిషన్లు (ప్యాడీ త్రెషర్స్), 375 హార్వెస్టర్లు, 750కి పైగా మినీ ట్రాక్టర్లు, వందకు పైగా పవర్ టిల్లర్లు వినియోగిస్తున్నట్లు అంచనా. వ్యవసాయంలో కూలీల కొరత కారణంగా ఏటేటా సీజన్‌లో వందల ట్రాక్టర్లు రైతులు కొనుగోలు చేస్తున్నారు. అదే క్రమంలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు సులువుగా రుణాలు ఇస్తుడడంతో రైతులు డౌన్ పేమెంట్ చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అయితే.. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు వ్యవసాయ యాంత్రాలకు రాయితీ ఇవ్వకపోవడంతో యంత్రాలు, సేద్యపు పనిముట్లు, ట్రాక్టర్లు రైతులే పూర్తి ధర చెల్లించి బయట మార్కెట్లో కొనుక్కోవలసి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తా అనడంతో అన్నదాతలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు.

### జిల్లాకు రూ.2.86 కోట్ల రాయితీ

జిల్లాకు 2.86 కోట్ల రాయతి వచ్చింది. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్లకు రూ.52 లక్షలు, 4 ట్రాక్టర్ ద్వారా పురుగు మందులు పిచికారి యంత్రాలకు రూ.1.64 లక్షలు, 23 బ్యాటరీలకు రూ.25 వేలు, 24 రోటోవేటర్లకు రూ.24 లక్షలు, 750 ట్రాక్టర్ దున్నకం చేసే వ్యవసాయ పనిముట్లకు రూ.2.05 కోట్లు, 5 పవర్ టిల్లర్లకు రూ.5 లక్షలు, 17 కలుపు మొక్కలు తొలగించే యంత్రాల (పవర్ వీడర్)కు రూ.5.95 లక్షలు, 13 కలుపు మొక్కలు కత్తిరింపు యంత్రాలు (బ్రష్ కట్టర్స్)కు రూ.5.68 లక్షలు చొప్పున దాదాపు 1,660 వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు రైతులకు రాయితీపై ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మండలాల వారిగా పని చేసే వీటికి ప్రభుత్వం రాయితీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది.ఆన్‌లైన్లో ఇప్పటి వరకు కేవలం 611 మంది రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామాల్లో సరైన ప్రచారం, అవగాహన కల్పించకపోవడం వల్ల రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

### అధికారుల జేబుల్లోకి రాయితీ




రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా కోసం ఆయా కంపెనీలు ఇచ్చిన కొటేషన్ ధరలకు, బయట మార్కెట్‌లో ధరలకు భారీగా తేడా ఉందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్ల పంపిణీకి దరఖాస్తులు స్వీకరించారు. రైతులు ఎక్కువ శాతం 908, 708 నంబరు మోడళ్లను తీసుకోడానికి ఆసక్తి చూపుతున్నారు. వీటి ధర రూ.26,010కు వివిధ కంపెనీలు కొటేషన్ ఇచ్చాయి. అయితే.. బయట మార్కెట్‌లో రూ.21-22 వేలకు మించడం లేదని అంటున్నారు. అంటే ఒక్కో స్ప్రేయర్‌పై రూ.4-5 వేలు తేడా ఉంది. అలాగే.. రోటోవేటర్ గరిష్ఠ ధర రూ.1,45,860కు కొటేషన్ ఇచ్చారు. అవే కంపెనీ రోటోవేటర్ రూ.1.15 లక్షలకు మించడం లేదు. ఎమ్మిగనూరుకు చెందిన ఓ రైతు ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకొని రోటోవేటర్ రూ.1.15 లక్షలకు కోనుగోలు చేశారు. దీనిపై రూ.30 వేల వరకు తేడా ఉందని అంటున్నారు. అంటే.. కంపెనీ ఇచ్చిన కొటేషన్లు ఆమోదం తెలిపిన అధికారులకు వాటా ఇవ్వాల్సి

### పూర్తి ధర.. సబ్సిడీ

ప్రభుత్వం ఇచ్చే రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా అనుమతి పొందిన పలు కంపెనీలు కోటేషన్లు ఇచ్చాయి. మోడల్‌ను బట్టి ఒక్కో కంపెనీ ఒక్కో ధర నిర్ణయించాయి. ట్రాక్టర్ల ద్వారా సేద్యం చేసే పనిముట్ల ధర కనిష్ఠం రూ.14,851, గరిష్ఠంగా రూ.3,31,500 ఉంది. వీటికి సబ్సిడీ రూ.7,425 నుంచి రూ.50 వేల వరకు ఇస్తారు. రోటోవేటర్ ధర కనిష్ఠంగా రూ.79,560, గరిష్ఠంగా రూ.1,45,860 ఉంటే.. రాయితీ ఎంచుకునే కంపెనీ రోటావేటర్ ధరపై రూ.50 వేలకు మించకుండా 50 శాతం ఇస్తారు. పవర్ స్ప్రేయర్ల కనిష్ఠ ధర రూ.9,435 నుంచి గరిష్ఠంగా 41,820 ఉంది. వీటికి రూ.10 వేలకు మించకుండా 50 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. ట్రాక్టర్ ద్వారా పురుగుమందు పిచికారి చేసే స్ప్రేయర్ల ధర కనిష్ఠగా రూ.48,960 కాగా గరిష్ఠంగా రూ.6,88,500 కోటేషన్ ఇచ్చారు. రాయితీ మాత్రం రూ.41 వేలకు మించకుండా 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నది.

---

## జిల్లాలో 29 యూనిట్లకు రూ.4.50 కోట్లు మేర రాయితీల మంజూరు

### సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 దరఖాస్తులు ఆమోదం

### పీఎం విశ్వకర్మ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 29, రిపబ్లిక్ న్యూస్ :-** సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 46 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తూ ఆమోదం తెలిపారు. మిగిలిన మూడు దరఖాస్తులను నిర్దిష్ట గడులోపు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 29 యూనిట్లకు మొత్తం 4.50 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న నేపథ్యంలో డోన్ మండలం జలదుర్తి గ్రామంలో 36.09 ఎకరాల్లో ప్రారంభించే అవకాశం ఉందని ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 3179 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పెండింగ్ ఉన్న 1800 దరఖాస్తులను కూడా స్టేజి 3కి తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లా స్కిల్ కమిటీకి కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయండి**

జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్ కు కేటాయించిన లక్ష్యాలనుటిని లక్ష్యాలన్నింటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల శిక్షణలలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్ మరియు జాబ్ మేళాలు, ఇండస్ట్రియల్ లో వివిధ ట్రైనింగ్ ల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజ్, సీడ్ ఆప్ సిబ్బంది, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ప్రధాని పర్యటన

### ఏర్పాట్లపై పోలీసులతో హోంమంత్రి ఆరా

**అమరావత్రి,, ఏప్రిల్ 29, రిపబ్లిక్ న్యూస్ :-**అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి మే 2న ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తోంది. ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టు-దిట్టమైన భద్రత ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు-చేసినట్లు మంత్రి అనిత చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి విధ్వంస పాలన చేశారు. కానీ సీఎం చంద్రబాబు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. అమరావతి కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరావతి కోసం గతంలో బస్ యాత్ర చేస్తే రాళ్ళ దాడి చేశారు. అమరావతిని మళ్లీ ప్రారంభించడం వెనక ఎంతో ఆవేదన శ్రమ ఉన్నాయి. రైతుల న్యాయ పోరాటం సహా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గార్ల కృషి వల్ల అమరావతి పనులు రీ లాంచ్ అవుతున్నాయి. ఏపీలో ఒక పండగ వాతావరణంలో రాజధాని రీ లాంచ్ కార్యక్రమం జరుగుతోంది' అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.


ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188, 9985876888

**ప్రకటన**

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

**బొజ్జ నాగేంద్ర**
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్


## పాత్రికేయునిపై విద్యుత్ శాఖ అధికారి జులుం

### విద్యుత్ శాఖ కార్యాలయం బోర్డు ఫోటో ఎలా తీస్తారంటూ చిందులు -మీడియాను అదుపు చేస్తానంటూ డిఇ నాగేశ్వరరావు బెదిరింపులు




**నంద్యాల ఏప్రిల్ 29 (:రిపబ్లిక్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు మీడియా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామంటూ వేదికల మీద గొప్పగా ప్రకటనలను ఇస్తూ ఉంటే ప్రభుత్వ అధికారులు మాత్రం మీడియాను భయపెట్టాలని చూస్తుండడం కూటమి ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డపేరు తీసుకుని వస్తున్నాయి పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయుడు నూర్ భాష అధిక బిల్లులు, స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు తదితర ప్రజల సమస్యలపై వివరణ అడగడానికి సోమవారం కార్యాలయం కు వెళ్లాడు. విద్యుత్ శాఖ ఎస్సీ అందుబాటులో లేకపోవడంతో బయటకు వచ్చి కార్యాలయం యొక్క ఫోటో తీసుకోవడం జరిగింది .వెంటనే డి ఈ నాగేశ్వరరావు నూర్ భాషను పిలిచి మా అనుమతి లేకుండా కార్యాలయం కాంపౌండ్ లోకి ఎందుకు అడుగు పెట్టావు ఫోటో ఎలా తీసుకుంటావు అని చిందులు తొక్కాడు .మిమ్మల్ని అదుపులోకి పెట్టే వాళ్ళు లేక మీరు రెచ్చిపోతున్నారంటూ నూర్ భాష పై దుర్భసలాడాడు .ప్రభుత్వ కార్యాలయం ఫోటో తీసుకోవడానికి మాకు ఎవరి అనుమతి కావాలి సార్ అని అడగగా ముందు ఫోటో డిలీట్ చేస్తావా లేదా నీ కథ చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడడంతో నూరు అహ్మద్ అవాక్కయ్యాడు. కార్యాలయం వద్ద సెక్యూరిటీని పెట్టి పాత్రికేయులను అనుమతించకుండా చూస్తానంటూ మాట్లాడడం ఎంతవరకు సబబు అని నూర్ ప్రశ్నిస్తున్నారు.డి ఈ నాగేశ్వరరావు బెదిరింపులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పాత్రికేయుడు నూర్ అహ్మద్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com